క్షయ వ్యాధి పట్ల విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-పెందుర్తి : ప్రపంచ క్షయ వ్యాధి నివారణ ఉత్సవాల్లో భాగంగా గోపాలపట్నం ట్రీట్మెంట్ యూనిట్ సిబ్బంది చినముసిడివాడ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కార్మికనగర్ ఏరియా మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులను పరీక్షించి వారిలో కొంతమందికి క్షయ వ్యాధి లక్షణాలు గుర్తించి 20 మందికి కఫం సాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో చినముసిడివాడ వైద్యాధి కారి డాక్టర్ హనీషా,ఆశ కార్యకర్త బోనెల లలిత కుమారి,టీబీ హెల్త్ విజిటర్ కే. శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏయూ వీసీ ని కలిసిన ఏయూ సీఎంఎ సభ్యులు

విశాలాంధ్ర -విశాఖపట్నం: ఆంధ్ర యూనివర్సిటీకి కొత్త వైస్ ఛాన్సలర్గా నియమితులైన డాక్టర్ ప్రొ జీ.పి. రాజశేఖర్ని ఆంధ్ర యూనివర్సిటీ ఎఫిలియేటెడ్ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు పాలకమండలి సమావేశ మందిరంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులు టి. బలరామకృష్ణ, అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్, జనరల్ సెక్రటరీ జె.రమణాజి, ట్రెజరర్ శేఖర్ , గౌరవ సభ్యులు బుల్లయ్య కాలేజ్ కుమార్, ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో ఉండే డిగ్రీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులందరూ హాజర య్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంస్థ జనరల్ సెక్రెటరీ జె.రమణాజి మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలకు సంబంధించిన పలు అంశాలను వీసీ దృష్టికి తీసుకువెళ్లారు. ఏయూ వీసీ ప్రొ జీ.పి. రాజశేఖర్ మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ త్వరలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే శతాబ్ది ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులందరినీ కూడా కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ ప్రతినిధులు అందరూ వి.సీ.కి అసోసియేషన్ జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొ. ఇ.ఎన్. ధనంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

టైమ్ బ్యాంక్ తో వయోవృద్ధుల్లో ఒంటరితనం దూరం

కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: రాజస్థాన్కు చెందిన పి.సి.జైన్, అతని బృందం అభివృద్ధి చేసిన టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాన్సెప్ట్ అనే కొత్త భావన ద్వారా వయోవృద్ధులకు ఒంటరితనం పోతుందని, అవసరమైన సమయంలో తోడు దొరుకుతుందని, సాంత్వన లభిస్తుందని, సహాయకులు అండగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వయో వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం విభిన్న రీతిలో కృషి చేస్తోందని, దానిలో భాగంగానే టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థ సహకారంతో విశాఖను పైలట్ జిల్లాగా ఎంపిక చేసి తద్వారా వృద్ధులకు అండగా నిలిచేందుకు చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం పెన్షనర్స్ అసోసియేషన్ భవన్ లో జరిగిన ప్రత్యేక సెమినార్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వృద్ధుల సంక్షేమం, ఇతర సేవల గురించి మాట్లాడారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండటంతో సీనియర్ సిటిజన్లకు ఒంటరితనం అనే భావన ఉండేది కాదని, ఇప్పుడు పరిస్థితులు మారటం వల్ల వారు ఒంటరిగా మారుతున్నారని, రోజువారీ అవసరాలలో, వారి భావోద్వేగ అవసరాలలో ఇతరుల తోడు అవసరమవుతుందని, ఈ టైమ్ బ్యాంక్ భావనతో ఆ పరిస్థితిని మార్చుకోవచ్చని కలెక్టర్ అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం, భారతదేశంలో దాదాపు 10.38 కోట్ల మంది సీనియర్ సిటిజన్లు, అంటే దేశ జనాభాలో దాదాపు 9% మంది ఉన్నారని, వారి సంఖ్య 2047 నాటికి దాదాపు 30 కోట్లకు చేరుకుంటుందని వెల్లడించారు. టైం బ్యాంక్ ఆఫ్ ఇండియా అనే భావనతో భవిష్యత్తులో వృద్ధులకు అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు వీలు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం - 2007, దత్తత, పోషణ చట్టం-1956 ప్రకారం వృద్ధులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తుచేశారు. అనంతరం సంబంధిత బ్రోచర్ను ఆవిష్కరించారు.

సేవ కోసం స్వచ్ఛందంగా.. ఉచితంగా రిజిస్ట్రేషన్

టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాన్సెప్ట్లో భాగంగా 18 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారు www.timebankofindia.com అనే వెబ్ అడ్రస్ లో లేదా టైం బ్యాంక్ ఇండియా అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చని విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ జె.మాధవి చెప్పారు. రిజిస్ట్రేషన్, సేవ, పాస్ బుక్ పొందడం మొదలైనవన్నీ ఉచితంగా లభిస్తాయని తెలిపారు. యువకులు మాత్రమే కాకుండా, సహాయం అందించడానికి అర్హులైన వారందరూ స్వచ్ఛందంగా సేవ చేయవచ్చని, ఆ మేరకు వారి సమయం వారి పాస్ పుస్తకాలలో జమ అవుతుందని, వారు అవసరమై నప్పుడు ఇతరుల నుంచి సహాయం పొందవచ్చని పేర్కొన్నారు. నమోదిత సభ్యులను స్థానిక నిర్వాహకుల ద్వారా వారి కెవైసీ ధృవీకరిస్తామని, పోలీస్ వెరిఫికేషన్ కు కూడా పంపిస్తామని స్పష్టం చేశారు.

తర్వాత పిన్ కోడ్, ప్రాక్సీలో ఉన్న చిన్న ప్రాంతాలను ఒక యూనిట్గా తీసుకొని వెబ్ లో లేదా మొబైల్ యాప్లో వచ్చిన రిక్వెస్ట్ మేరకు ఒకరికొకరు సహాయం చేసుకుంటారని వివరించారు. పైలట్ జిల్లాగా ఎంపికైన విశాఖపట్టణంలో ఈ కాన్సెప్ట్ అమలుకు అన్నివిధాలుగా చర్యలు తీసుకుంటామని, ప్రజల సహకారం కావాలని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థ వారు జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను సత్కరించారు. కార్యక్రమంలో క్రైం డీసీపీ రాజ్ కమల్, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు, వి.ఎస్. కళాశాల ప్రిన్సిపాల్ విజయ బాబు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -కొమ్మాది : మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణం లో క్షేత్ర పాలకుడుగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి శ్రీ క్రోధి నామ సంవత్సరం ఫాల్గుణ మాసం బహుళ పక్షం చవితి మంగళవారం సందర్భంగా నిత్య అర్చనలతో ప్రారంభించి, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి అనంతరం పూల మాలలు, తమల ఆకుల మాలలు తదితర సామాగ్రితో అలంకరణ, అనంతరం నాగవల్లి ధళార్చన, సింధూరార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరిప్రసాద్ శర్మ, హరి చరణ్ తదితరులు జరిపించి, నీరాజన మంత్రపుష్పం స్వామి వారికి సమర్పించి, భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజలో శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, కమిటీ సభ్యులు పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిళ్లా రమణ, పొట్నూరి హరికృష్ణ, గ్రామ పెద్దలు పిళ్లా సత్యన్నారాయణ, ముఖ్య సభ్యులు యస్.శ్రీను, దుక్క అప్పారావు, పి.రమేష్, పి.రాంబాబు, అధిక సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారితో పాటు ఆలయంలో ఉన్న వినాయకుని, శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని, శ్రీ షిర్డీ సాయినాధుని కూడా దర్శించుకోవడం పుణ్యప్రదం అని తెలిపారు.

జస్టిస్ ఎస్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ఫోక్స్ చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర -సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయాధికార సంస్థ ఫోక్స్ చట్టం పై జస్టిస్ ఎస్ వరలక్ష్మి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఫోక్స్చట్టం 2012 పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు నిరోధించేందుకు ఈ చట్టం అని న్యాయమూర్తి అన్నారు. పిల్లలు ఫేస్ బుక్, ఇన్స్ స్టాగ్రాం, వంటి సోషల్ మీడియా దూరంగా ఉండాలి అని, అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించాలంటూ పిల్లలకు హితవు పలికారు. బాలలు ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే తక్షణమే ఉపాధ్యాయులకు ఫిర్యాదు చేయాలని బాలికలపై ప్రస్తుత కాలంలో జరుగుతున్న సంఘటనలను గోపాలపట్నం ఎస్ఐ అప్పలనాయుడు వివరించారు. పిల్లలకు అసలైన స్నేహితులు తల్లి, తండ్రి మాత్రమే అని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు లక్ష్మి, ఇంచార్జీ హెచ్ఎం రాజేశ్వరి అన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారానికి 28న చలో ఢిల్లీకి తరలిరండి

ఏపీ భవన నిర్మాణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదాల రమణ

విశాలాంధ్ర-విశాఖ సిటీ : భవన, నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఆలిండియా భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ 28న నిర్మాణరంగ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదాల రమణ పిలుపునిచ్చారు. పిలుపు. మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చలో ఢిల్లీ ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భవన నిర్మాణ రంగ కార్మికుల్లో సంక్షేమం కోసం పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 ను అమలుచేయడంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా యన్నారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్లో కథ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిదులను మళ్లించి కార్మికులు తీవ్ర నష్టం కలిగించిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మిక సంక్షేమ బోర్డు ని అమలు చేస్తామని ఇప్పటికే పెండింగ్లో ఉన్న 42 వేల క్లైములను కార్మికులకు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి అధికారులకు వచ్చి తొమ్మిది నెలలు అవుతున్న నేటికీ కూడా సమస్య పరిష్కారపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాగున్న నిర్మాణ కార్మికుల సంక్షేమానికి సంబంధించి చట్టాన్ని పటిష్టంగా అమలుచేయడంతో పాటు బోర్డు ద్వారా కార్మిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ బోర్డు ద్వారా స్కీములు అమలు చేయాలని ప్రభుత్వ ప్రభుత్వ ఇతర ప్రైవేట్ నిర్మాణ సంస్థల నుండి 2%

సెస్సు అమలుకు చర్యలు చేపట్టాలని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సంక్షేమ బోర్డు నిధులను కార్మిక ప్రయాణానికి ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. 1.వెల్ఫేర్ బోర్డు బెనిఫిట్స్ ని అన్ని రాష్ట్రాల్లో ఉన్న కార్మికులకు పంచాలి. ఏఐటీయూసీతో సహా అన్ని కేంద్ర కార్మిక సంఘాల ప్రాతినిధ్యంతో బీటీసీడబ్ల్యు చట్టాన్ని, సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయాలి. సెస్ వసూలును 1శాతం నుండి 2శాతానికి పెంచాలి. నిర్మాణరంగ కార్మికులకు ఈఎస్ఐ సదుపాయం కల్పించాలి.దీనికై చెల్లించాల్సిన రుసుమును పూర్తిగా ప్రభుత్వమే చెల్లించాలి. కేంద్ర చట్టం 281ఏ ప్రకారం పండగ అడ్వాన్స్ చెల్లించాలిని. భావన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కోటా సత్తిబాబు. నాయకులు కూన. కృష్ణారావు ఏ మదన్ మోహన్, లక్ష్మీనారాయణ. వినోద్ .కలిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలకు దరఖాస్తుల స్వీకరణ

ఎంపీడీవో జానకి

విశాలాంధ్ర-ఆనందపురం: బీసి కార్పొరేషన్ ల ద్వారా రుణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆనందపురం ఎంపీడీవో వి.జానకి తెలిపారు. బి.సి. కార్పోరేషన్ ద్వారా స్వయం ఉపాధి కల్పన లో భాగంగా వివిధ కులములలో అర్హత కల్గిన లబ్దిదారులకు చంద్రన్న స్వయం ఉపాధి పథకం, 2025 లో ఆర్థిక సహాయం కల్పించుటకు గాను అర్హత కలిగిన లబ్దిదారులు "ఆన్-లైన్ (APOBMMS) ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా బి.సి. సర్వీసెస్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ విశాఖపట్నం వారి ద్వారా అమలు చేయు చంద్రన్న స్వయం ఉపాధి పథకం, 2025 ద్వారా అర్హత కలిగిన వెనుకబడిన తరగతుల లబ్దిదారులకు స్వయం ఉపాధి పథకం క్రింద ఆర్ధిక సహాయ కల్పన చేయుటకు 50% సబ్సిడీ 50% బ్యాంకు లోను గాను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆనందపురం మండల పరిషత్ కార్యాలయ పరిధిలో వెనుకబడిన తరగతులలో వివిధ కులములకు టార్గెట్లు నిర్ణయిస్తూ ఉత్తర్వులు ఇచ్చియున్నారు. అర్హత కలిగిన లబ్దిదారులు ఈకింది చూపిన స్వయం ఉపాధి రంగాలలో అర్హత మేరకు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. బిసి కాపు ఈడబ్ల్యూఎస్ లబ్ధిదారులకు వ్యవసాయం & అనుబంధ, రవాణా, పరిశ్రమలు, సేవలు వ్యాపార రంగాలలో స్వయం ఉపాధి పథకాలు, జెనరిక్ ఫార్మసీలు బి.ఫార్మసీ డి.ఫార్మసీ కేటగిరి అభ్యర్థిత్వాలకు చెందిన నిరుద్యోగ యువత, ఆయా కుల వృత్తులలో నిమగ్నమై ఉన్న మేదర/కుమ్మరి/శాలివాహన కుటుంబాలకు ఆర్ధిక సహాయం పై కేటగిరీలలో అర్హత కలిగిన లబ్దిదారులు ఆన్-లైన్ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సంబంధిత లబ్దిదారులు దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు గాను OBMMS website అయిన https://apobmms.apcfss.in ద్వారా సంబంధిత సచివాలయములలో దరఖాస్తు చేసుకొనవలెను. అందరు పంచాయితీ కార్యదర్శులకు పంపుతూ మీ గ్రామ పంచాయితీ, గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న లబ్దిదారులకు మీ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా తగు అవగాహన కల్పించి అర్హత కలిగిన లబ్దిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. బీసీ కార్పొరేషన్ ఈడబ్ల్యూఎస్16, బిసి ఫార్మసీ 3, ఈడబ్ల్యూఎస్ ఫార్మసీ 3, చంద్రన్న స్వయం ఉపాధి స్కీం (కాపు) 15 యూనిట్స్ పెట్టుటకు టార్గెట్స్ నిర్ణయించడమైనది. ఈనెల 22 లోపు దరఖాస్తులు ఆయా సచివాలయంలలో సమర్పించవలసి ఉంటుంది. వివరాలకు సచివాలయంను సంప్రదించ వలసినది గా మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి .జానకి తెలిపారు.

వార్డుల్లో డిప్యూటీ మేయర్ పర్యటన

విశాలాంధ్ర -గోపాలపట్నం: జీవీఎంసీ 52వ వార్డు మద్రిపాలెం హుడా లేఔట్ పలు ప్రాంతాలలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పర్యటించారు ఆయా ప్రాంతాలలో ఉన్న పార్కులను, గ్రీన్ బెల్ట్ లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు వాటికి కావలసిన మౌలిక సదుపాయాల కొరకు సంబంధిత అధికారులతో చర్చించారు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

మైండ్ఫుల్నెస్ ద్వారా వత్తిడులు దూరం

గీతం లో స్టాన్ఫర్డ్ నిపుణుడు ఎడ్వర్డ్

విశాలాంధ్ర -మధురవాడ: మైండ్ఫుల్నెస్ అనేది ఆలోచనలను నియంత్రించుకోవడమే కాకుండా వత్తిడులను తగ్గించుకోవడానికి, ఏకాగ్రతను పెంచుకోవడానికి శక్తివంతమైన సాధనం అని స్టాన్ఫర్డ్ విశ్వవిద్యాలయం నిరంతర విద్యావిభాగం శిక్షకుడు, "ప్లేఫుల్మైండ్ ఫుల్నెస్" గ్రంధరచీయిత ఎడ్వర్డ్ రెనేడెస్ విసర్స్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన దైనందిన జీవితంలో మైండ్ ఫుల్నెస్ విధానాలు అనుసరణపై విద్యార్థులకు, అధ్యాపకులకు శిక్షణ అందించారు. శ్వాస క్రియలను, స్వల్పకాలికంగా మనస్సును ఏకాగ్రతలో ఉంచడం ద్వారా వత్తిడులు దూరం అయి సంపూర్ణ చైతన్యంతో తిరిగి విధులకు హాజరు కావచ్చునని తెలిపారు. చిన్న చిన్న క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఏకాగ్రతను ఎలా పెంచుకోవచ్చో ఆయన వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో గీతం ప్రో-వైస్ ఛాన్స్లర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు, జిమ్సర్ డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, గీతం విద్యార్థి విభాగం డీన్ డాక్టర్ బాలాకుమార్ మరియు వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆత్మకూరి శంకరరావుకు ఘన నివాళులు

విశాలాంధ్ర-పెందుర్తి : ఉత్తరాంధ్ర ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందిస్తున్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు కీర్తి శేషులు ఆత్మకూరి శంకరరావు 13వ వర్థంతి సందర్భంగా ఆసుపత్రి యాజమాన్య ప్రతినిధులు, వైద్యులు, ఉద్యోగు లు మంగళవారం ఆయనకు ఘన నివాళు లర్పించారు. శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కృష్ణ కుమార్, శంకర్ రావు విగ్రహానికి పూలమాల వేసి, పుష్ప గుచ్ఛాలతో ఘనంగా నివాళులు అర్పించారు. సమాజానికి శంకర్రావు అందించిన సేవలను గుర్తు చేసుకుని ఆయన నిస్వార్థత, దాతృత్వంను స్మరించుకున్నారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కె. రాధాకృష్ణన్, డాక్టర్ టి.రవీంద్ర, ప్రొఫెసర్ కృష్ణప్రసాద్, డాక్టర్ నర్సిస్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ అజయ్ శర్మ, డాక్టర్ చల్లా, డాక్టర్ శిరీష, టి.సత్యనారాయణ, గౌరవ సలహాదారు, కె.బంగార్రాజు, డిజిఎం (పిఆర్), ఎస్.కె.ఎల్.రావు, ఎజిఎం (హెచ్ఆర్) విభాగాధిపతులు, ఉద్యోగులు పాల్గొని శంకర్రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

ఆరిలోవ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డా. కిరణ్ లలిత

విశాలాంధ్ర-విశాఖ సిటీ : ప్రతీ ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల అపరిమత్తతతో వ్యవహరిస్తూ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవాలని ఆరిలోవ బాలాజీనగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్, తోటగురువు యూపీహెచ్సి ఇంచార్జ్ డాక్టర్ కిరణ్ లలిత అన్నారు. ఈ నెల 24 ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆరిలోవ ఎఫ్ అర్ యూ టీబి యూనిట్ ఆధ్వర్యంలో క్షయవ్యాధి దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆరిలోవ లాస్ట్ బస్ స్టాప్ నుంచి దుర్గాబజార్ వరకు ఎఫ్ అర్ యూ టీబీ యూనిట్ సిబ్బంది,బాలాజీ నగర్, తోటగురువు యూపీహెచ్సి ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్ క్షయ వ్యాధి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు వారాల పైబడి దగ్గు, జ్వరం ఉంటే అది టీబీ కావొచ్చు, అపరిమత్తం గా ఉంటూ వైద్య పరీక్ష చేయుంచుకోండి అంటూ, టీబీ పరీక్షలు ఉచితంగానే నిర్వహించడం జరుగుతుందన్నారు. మీ అపరిమత్తతో టీబీ ఓడుతుంది, దేశం గెలుస్తుంది అంటూ నినాదాలు చేసారు. ముందస్తు జాగ్రత్త క్షయ వ్యాధి నిర్మూలనకు మార్గమన్నారు. ఎవరైనా రెండువారాలు దాటి దగ్గు, జ్వరంతో బాధపడుతున్నాట్లయితే వెంటనే ఆరోగ్య కేంద్రానికి గానీ, టీబీ యూనిట్ కి గానీ వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ పరీక్షలు ఉచితంగానే చేస్తారన్నారు. ప్రతీ ఒకరూ వారు ఆరోగ్యంగా ఉంటూ కుటుంబాన్ని, సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచాలని అప్పుడే దేశం ఆరోగ్యవంతంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్ సూర్యనారాయణ, సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్వైజర్ వేములయ్య, టీబీ హెల్త్ విజిటర్ లక్ష్మి పాల్గొన్నారు.

నేడు జోన్-8 పరిసర ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్8 పరిధిలో వివిధ ప్రాంతాలకు వెళ్లే పైపులైను మరమ్మ తులకు గురైనందున నేడు జోన్ 8 లో పలు ప్రాంతాలలోని ప్రజలకు తాగునీటికి అంతరాయం కలుగుతుందని నీటి సరఫరా విభాగం కార్య నిర్వాహక ఇంజనీరు మురళీకృష్ణ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జోన్-8 పరిధిలో మంచి నీటి సరఫరా జరుగు కృష్ణాపురం హెడ్ వాటర్ వర్క్స్ పంప్హౌస్ లో గల పంపుసెట్లు మరమత్తుకు గురైనందున నేడు అనగా మార్చి 19న (బుధవారం) తాటిపూడి ప్రధాన పైప్ లైన్ ద్వారా వస్తున్న మంచి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, తాటిపూడి ప్రధాన పైప్ లైన్ పైన ఉన్న బల్క్ (రెసిడెన్షియల్)/ఇండస్ట్రీస్ నీటి వినియోగ దారులకు జోన్-8 పరిధిలో ఉన్న వార్డ్-93(పి) నుంచి వార్డ్-98లో గల ప్రాంతాలలో, సాయి దుర్గానగర్, దుర్గా నగర్, కృష్ణా నగర్, అప్పలనరసింహం కాలనీ, వెంకట సాయినగర్, బంట కాలనీ, రవినగర్ లక్ష్మీపురం, పోర్ట్ కాలనీ, రామ కో-ఆపరేటివ్ కాలనీ, హెచ్బీ కాలనీ, గోకుల్దాంకాలనీ, రెల్లివీది, కృష్ణరాయపురం, గొల్లివిల్లివానిపాలెం, ఎల్ఐసి కాలనీ, సుజాతనగర్, పాపయ్య రాజుపాలెం ,పెందుర్తి పాత గ్రామం, తెలకలవీధి, జెడ్పీ. హెచ్ఎస్ ఏరియా, ప్రశాంతి నగర్, క్రాంతి నగర్, వుడా కాలనీ, రైల్వే కాలనీ, సావిత్రి నగర్, అప్పన్నపాలెం, సింహపురి లేఅవుట్, అడివివరం, ఎస్సీకాలనీ, పాత అడివివరం, అడివివరం మొదలగు ప్రాంతాలలో మంచి నీటి సరఫరాకు నేడు అంతరాయం ఏర్పడుతుందని తెలియజేశారు. కావున ప్రజలకు త్రాగునీటి సరఫరాలో కలుగు అసౌకర్యానికి చింతిస్తూ మంచినీటి సరఫరా విభాగము, జీ.వి.ఎం.సి జోన్-8 పరిధిలొ నగర ప్రజలు సహకరించవలసినదిగా కమీషనరు వారి తరపున కార్య నిర్వాహక ఇంజనీర్ కోరారు.

వైసిపి నాయకుల భూ ఆక్రమణలకు అడ్డుపడేదెప్పుడు?

88వ వార్డులో భూ ఆక్రమణలపై జనసేన నాయకుల ఆగ్రహం

విశాలాంధ్ర-పెందుర్తి: రాష్ట్రంలో ప్రభుత్వం మారినా పలుచోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడాలు, దౌర్జన్యాలు, దోపిడీలకు అడ్డుకట్ట పడలేదని జీవీఎంసీ 88 వ వార్డు నరవ గ్రామానికి చెందిన జనసేన సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ గళ్ళ శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. మామూళ్ల మత్తులో మునిగి ఉన్న కొందరు అధికారుల సహకారంతో యదేచ్ఛగా ప్రభుత్వ భూములు ఆక్రమించి కోట్లాది రూపాయలను దండుకుంటున్నారని విమర్శించారు. నరవ రెవెన్యూ పరిధి గవర జగ్గయ్యపాలెం పరిసర ప్రాంతాల్లో జోరుగా సాగుతున్న భూ ఆక్రమణలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవల్ల చెరువు ప్రెసిడెంట్ ముత్త అర్జున్, జనసేన నాయకులు బుదిరెడ్డి శివ పాలమర శెట్టిభాను, ముత్త గోపి, వాసు, బాలు, టిడిపి నాయకులు పాలమరశెట్టి బుల్ రాజు, ముత్తా సత్తిబాబు, మురళి నాగేష్ లతో కలిసి గవర జగ్గయ్యపాలెంలో పర్యటించిన శ్రీనివాసరావు పలుచోట్ల భూ ఆక్రమణలను పరిశీలించారు. సాగునీటి గెడ్డలు కప్పేయడాన్ని గుర్తించి ఆందోళన వెలిబుచ్చారు. భూ ఆక్రమణలు, అక్రమ కట్టడాలకు సంబంధించిన ఫోటోలను ఆయన మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఇష్టానుసారం ప్రభుత్వ భూములను కొల్లగొట్టి పెద్దపెద్ద భవంతులు నిర్మిస్తున్నారని దీనిపై అధికారులు గతంలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. కొందరు అధికారులు అండదండలతో వైసిపి నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమించి కోట్లాది రూపాయలకు విక్రయాలు సాగిస్తున్నారని వివరించారు. జెకె లాజిస్టిక్స్ కంపెనీ సాగునీటి గెడ్డలను కప్పేసి ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటుందని, అలాగే కంపెనీకి చెందిన పైపులైను పగిలి వ్యర్థ ద్రవపదార్థాలు రోడ్డుపైకి రావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మరోవైపు రోడ్డంతా శిధిలమై వాహనదారులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆక్రమణలకు కొంతమేర అడ్డుకట్ట పడినప్పటికీ పూర్తిగా నిరోధించలేకపోతున్నారని వాపోయారు కొందరు అధికారులు నిజాయితీగా పని చేస్తున్నప్పటికీ ఆమ్యామ్యాలకు అలవాటు పడిన మరికొందరు అధికారులు అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ప్రభుత్వ భూములు ఆక్రమణలను అడ్డుకున్నానన్న అక్కసుతో ఆ పార్టీ నాయకులు తనపై దాడి చేసి తల బద్దలు కొట్టారంటూ అప్పటి ఫోటోలను మీడియాకు చూపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన పెద్దగా పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. కాగా కూటమి ప్రభుత్వ పెద్దలు వైసీపీ నాయకుల భూదోపిడిపై చర్యలు చేపట్టాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. లేకుంటే టీడీపీ, జనసేన పట్ల ప్రజల్లో వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

జిల్లా ప్రాంతీయ పిఎఫ్ కార్యాలయం వద్ద రాష్ట్ర,జిల్లా నాయకుల ఆందోళన

విశాలాంధ్ర-తగరపువలస : దేశావ్యాప్తంగా ఈపీఎఫ్ పెన్షన్ దారులు జిల్లా పిఎఫ్ కార్యక్రమాల్లో నిరసన కార్యక్రమాలు చేయాలని కేంద్ర రాష్ట్ర కమిటీలు తెలియజేయగా విశాఖపట్నం జిల్లాలో ప్రాంతీయ పిఎఫ్ కార్యాలయం వద్ద రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ జిల్లా కార్యదర్శి ఎస్కె హుస్సేన్ జిల్లా కార్యవర్గం చిట్టివలస జూట్ మిల్ పెన్షనర్ల సంఘం నుండి సుమారు 50 మంది పాల్గొని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పెన్షనర్ సంఘం కార్యదర్శి దామోదర బాబాజీ సహాయ కార్యదర్శి మోర అప్పలరాజు ఉప అధ్యక్షులు చిల్ల అప్పారావు కోశాధికారి పంపన సూర్యనారాయణ గ సీనియర్ నాయకులు సింగిల్ అప్పారావు మొదలగు కార్మికు పెన్షన్ దారులు పాల్గొన్నారు. పార్లమెంట్లో వివిధ పక్షాల ఎంపీలు 95 ఈపీఎఫ్ పెన్షన్ మీద చర్చలు జరిపిన కేంద్ర ప్రభుత్వం వారు స్పందించాలని జిల్లా రాష్ట్ర నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో ఉపన్యాసించారు. పెన్షన్ దారులు కుటుంబాలకి రైల్వే ప్రయాణాల్లోని రాయితీలు ఇవ్వాలని వైద్య సదుపాయాలను ఉచిత వైద్యం కల్పించాలని ఆరోగ్యశ్రీ కార్డులు లేనివారికి వెంటనే ఇవ్వాలని అలాగే వైట్ కార్డులు లేని వారికి వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ కల్పిస్తున్న సామాజిక పెన్షన్ లో రిటైర్మెంట్ అయిన అందరికి కూడా కల్పించాలని తద్వారా అందరికీ న్యాయం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసారు. ఈ నిరసన కార్యక్రమంలో చిటివలస జూట్ మిల్ పెన్షన్ సంఘం నుండి మోర అప్పుల రాజు మాట్లాడుతూ ఇప్పుడు ఇస్తున్న ఈపీఎఫ్ పెన్షన్ వేయి రూపాయలు ఏ మేరకు కార్మిక పెన్షనర్ కి సరిపోతుందని ఈ ప్రభుత్వానికి తెలియజేసిన ఒకపక్క విపరీతమైన ధరలు మార్కెట్ లో ఉన్నాయి సామాన్యుడు బతకడం చాలా కష్టమైన పరిస్థితిలో ఉన్నది కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేసి తప్పనిసరిగా కార్మిక పెన్షన్ 9000 కనీస పెన్షన్ పెంచవలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర
పేజి : 2
విశాఖపట్నం
బుధవారం 19, మార్చి, 2025

కే 2 కొలనీలో సమస్యలు పరిష్కారం చెయ్యాలి : సిపిఎం

విశాలాంధ్ర-కొమ్మాది : పేద, దినసరి వేతనాలతో జీవిస్తున్న కొమ్మాది 2, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనిలో ప్రజలను సమస్యలు పీడిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రలలోభాగంగా కే 2 కొలనీ మంగళ వారం సిపిఎం మధురవాడ ప్రాంత నాయకులతో కలిసి గంగారావు ఇంటింటికీ తిరిగి ప్రజల ను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కాలని నిర్మాణం దశలోనే నాణ్యతా, ప్రమాణాలు పాటించక పోవడం వలన కాలనిలో నివసిస్తున్న ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీసం త్రాగడానికి మంచినీరు సరఫరా చేయక పోవడం అన్యాయం అని అన్నారు.764 గృహాలున్న కాలనిలో కనీస సదుపాయాలు లేవని అన్నారు.పారిశుధ్య,యు జి డీ సమస్య అధ్వానంగా ఉందని తెలియ జేశారు. పేదలు నివసించే ఇలాంటి కాలనీలలో పర్యటించి,సమస్యలు పరిష్కారం కోసం ప్రజలను కదించీ పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డీ అప్పలరాజు,పీ రాజు కుమార్,కే వెంకట అప్పారావు,కార్యకర్తలు ఎల్ పద్మ, వై అప్పన్న,యశిన్ బాబా,శైలజ,పూర్ణ తది తరులు పాల్గొన్నారు.

క్రీడారంగంలో అత్యుత్తమ ప్రతిభను చూపాలి

ఏయూ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ ఆకాంక్ష

విశాలాంధ్ర-విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నత ప్రతిభను చూపాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. మంగళవారం తన కార్యాలయంలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను అభినందించారు. బెంగళూరు యూనివర్సిటీలో ఇటీవల జరిగిన ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ మెన్స్ టోర్నమెంట్లో రన్నర్స్ గా గెలిచిన ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రీడా జట్టును ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండడం, పూర్తి సామర్థ్యాలను ప్రదర్శించడం ఎంతో ప్రధానమని చెప్పారు ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్. ధనంజయరావు క్రీడా విభాగం సంచాలకులు ఆచార్య ఎస్.విజయ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర-సాగర్‌నగర్: రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వ రస్వామి ఆలయం (టిటిడి)లో మంగళవారం ఆలయ శుద్ధి, కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తకంగా నిర్వహించారు. ఈ నెల 20వ తేదీని నిర్వహించనున్న శ్రీవారి ఆలయ తృతీయ వార్షికోత్సవ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం సాంప్రదాయం ప్రకారం ముందుగా వచ్చే మంగళవారం ఈ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం (శుద్ధి కార్యక్రమాన్ని) నిర్వహి స్తారు. ఈ మేరకు ఉదయం నుండి మద్యాహ్నం వరకు ఆలయాన్ని సుగంధ ద్రవ్యాలతో శ్రీవారి ఆలయం, హనుమాన్, మహాలక్ష్మి, గోదాదేవి ఆలయాలను శుద్ధిచేసి అనంతరం మద్యాహ్నం నుండి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ జగన్ మోహనా చార్యులు, ఆలయ ఇనిస్పెక్టర్లు శివకుమార్, ఆలయ అర్చకులు, టిటిడి పండితులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈల సాధికారతపై నేడు విశాఖలో సదస్సు

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సాధికారత దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 19వ తేదీన విశాఖపట్టణం నోవోటెల్ హెూటల్ వేదికగా సీఐఐ సహకారంతో ఏపీ ఎంఎస్ఎంఈ అభివృద్ధి కార్పొరేషన్, నీతి ఆయోగ్ సంయుక్తంగా "ఎగుమతి ఆధారిత వృద్ధి - ఆవిష్కరణల కోసం ఎంఎస్ఎంఈలను సాధికార పరచడం" అనే అంశంపై ప్రత్యేక వర్క్‌షాప్ ని ంది. ఈ మేరకు స్థానిక అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేస్తూ ఎంఎస్ఎంఈ సీఈవో లేఖ రాశారు. వర్క్‌షాప్‌లో ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ, సెర్ప్,ఎన్.ఆర్.ఐ. సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం, ప్రభుత్వ కార్యదర్శి (పరిశ్రమలు, వాణిజ్యం) ఎన్. యువరాజ్, ఇతర ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. సుమారు 250-300 మంది ఎంఎస్ఎంఈ వ్యవస్థాపకులు, ఔత్సాహికులు పాల్గొంటారని భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. పక్కా ఏర్పాట్లు చేయాలని, సమన్వయ లోపం రాకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని పేర్కొంటూ జిల్లా అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.

నేడే మహాత్మా గాంధీ డైలీ మార్కెట్ వేలం

ఉదయం 10 గంటలకు వేలం నిర్వహణ...

పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ నాయుడు

విశాలాంధ్ర-అనందపురం: ఉత్తరాంధ్రకి పూలు మార్కెట్ గా పేరున్నా ఆనందపురం మండలం వేములవలస మహాత్మా గాంధీ డైలీ మార్కెట్ వేలం పాట బుధవారం ఉదయం 10 గంటలకు వేములవలస పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ నాయుడు తెలిపారు. సీల్డ్ టెండర్ కం, బహిరంగ వేలం పాట నిర్వహించబడునని పాటదారులు పాల్గొవాలని కార్యదర్శి తెలిపారు.

క్యాన్సర్ పై గ్రామీణ వైద్యులకు అవగాహన

విశాలాంధ్ర-ఆనందపురం: ఆర్.ఎం.పి ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యులసంఘం ఆధ్వర్యంలో వేములవలస కూడలి కేఎస్ఆర్ హెూటల్ నందు,గొంతు, ప్రో స్టేట్ క్యాన్సర్ల కు సంభవించే పరిస్థితులను, హెచ్.సి.జి .క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు.డాక్టర్ .వి ఎన్. శరత్ చందు, డాక్టర్. కె.ఫణి శేఖర్ లు గ్రామీణ వైద్యులకు తెలియజేసారు.60 ఏళ్ల పైబడి మగ వారికి తరచూ మూత్ర విసర్జనలో మంట, తక్కువ విసర్జన, నొప్పి ఉంటే ,వారు డాక్టర్తో తనికి చేయించాలని తెలిపారు, ఫణి శేఖర్ రేడియేషన్ ఆంకాలజీ మాట్లాడుతూ,స్త్రీలలో వక్షోజములలో గడ్డలు కనిపించిన, 40 ఏళ్ల పైబడిన వారికి తరచ రక్త శ్రావణం జరిగిన వెంటనే డాక్టర్ సంప్రదించాలని కోరారు. వీటి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామీణ వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల వ్యవస్థాపద్యక్షులు జంగం జోషి, విశాఖ జిల్లా అధ్యక్షులు. ఆకుల శ్రీనివాసరావు, రిటైర్డ్ పారామెడికల్ ఆఫీసర్ నరేంద్ర కుమార్, స్థానిక ఆర్ఎంపి నాయకులు సుధాకర్ రెడ్డి, కె.ఎస్.రావు ,కనకారావు, కోటేశ్వరరావు, రఘు, వినోద్, జగదీష్ ,రాలి అప్పారావు, పోరాడ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలతో గుర్తింపు తీసుకురావాలి

ఏయూ వీసీ ఆచార్య రాజశేఖర్

విశాలాంధ్ర-విశాఖపట్నం : ఆంధ్ర విశ్వవిద్యాలయానికి నూతన ఆవిష్కరణతో విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులు గుర్తింపు తీసుకురావాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఎంఎస్సీ బయోటెక్నాలజీ, జువాలజీ విభాగం విద్యార్థులను టీకాబ్స్-ఇ సంస్థ నిర్వాహకులు డాక్టర్ యేడిది రవికిరణలను అభినందించారు. ఇటీవల జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మంగా నిర్వహించిన నేషనల్ ఎక్సెలెన్స్ అవార్డును అందుకున్న వీరిని తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ది సిటిజన్ ఫోర్స్ ఫౌండేషన్ ఏయూ విద్యార్థులు డాక్టర్ రవికిరణ్ బయో మెడికల్ రంగంలో చేసిన పరిశోధనలు, 12 పేటెంట్లకు దరఖాస్తులు చేయడం నూతన ఆవిష్కరణ చేయడాన్ని గుర్తిస్తూ నేషనల్ ఎక్సెన్స్ అవార్డుతో సత్కరించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వీసీ ఆచార్య రాజశేఖర్ వీరిని తన కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనంజయరావు పాల్గొన్నారు.

ఘనంగా తునివలస బంగారమ్మ తల్లి పండగ

విశాలాంధ్ర-పద్మనాభం: పద్మనాభం మండలం తునివలస గ్రామంలో మంగళవారం శ్రీ బంగారమ్మ తల్లి పండగ ను ఎంతో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులంతా ఏకమై సోమవారం నుండి బుధవారం వరకు అమ్మవారి పండగను ఎంతో ఘనంగా నిర్వహించాలని, గ్రామమంతటా విద్యుత్ దీపాలతో అలంకరించి ఊరంతా ముస్తాబు చేశారు. సోమవారం తొలిఏళ్లు కాగా, మంగళవారం అమ్మవారి ని వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య, సాంప్రదాయ నృత్యాలతో భాజా భజంత్రీలమధ్య, స్థానిక గ్రామస్తులే కాక చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు విశేషంగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడిలు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ వారు గ్రామ పెద్దలు స్థానిక నాయకులు అమ్మవారి పండగను ఎంతో ఘనంగా నిర్వహించారు.

శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పండుగలు జరుపుకోవాలి

పెందుర్తి సీఐ కెవి సతీష్ కుమార్

విశాలాంధ్ర-పెందుర్తి: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు నగర ప్రాంత ప్రజలు శాంతి భద్రతలకు విఘాతం కలవకుండా పండుగలు పరశు లు తీర్థాలు జరుపుకోవాలని పెందుర్తి సిఐ కెవి సతీష్ కుమార్ సూచించారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు మంగళవారం ఉదయం పోలీసులు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ పండగల సందర్భంగా చట్టవ్యతిరేక కార్యకలాపాల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ భక్తి, శ్రద్ధలతో పాల్గొని శాంతి భద్రతలకు భంగం కలగకుండా వ్యవహరించాలని విజ్ఞప్తి చేసారు. అసభ్య ప్రవర్తనకు తావు లేదు అని, పండగలు, పుట్టినరోజులు, వివాహ వేడుకలు, ఇతర ఉత్సవాల్లో మహిళలతో అసభ్యకరంగా డాన్సులు చేయించడం, అశ్లీల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం చట్టపరంగా నేరమని ఇలాంటి అసాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అటువంటి వారిపై శిక్షాస్మృతిలోని సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షిస్తామన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టకు ముఖ్యంగా పండగల సందర్భంగా పేకాట, గుల్లాట, మద్యం సేవించడం, మద్యం మత్తులో బహిరంగ ప్రదేశాల్లో గొడవలు చేయడం వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరిపితే, సంబంధిత వారిపై కేసులు నమోదు చేయబడుతాయని పేర్కొన్నారు. పండగలు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వేడుకలు కాబట్టి, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, శాంతి భద్రతలకు భంగం కలగకుండా వ్యవహరించాలి. పండగల పేరుతో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రజలు భయపడకుండా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

సిటూ ఆధ్వర్యంలో మినీ వాన్స ట్రాన్స్‌పోర్ట్ స్టాండ్ ప్రారంభం

విశాలాంధ్ర-తగరపువలస: తగరపువలస శివాలయం ఎదురుగా సిఐటియు ఆధ్వర్యంలో మినీ వాన్స్ ట్రాన్స్‌పోర్ట్ స్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ మోటార్ వెహికల్స్ చట్టాల్లో మార్పులు అవసరమని ఇన్సూరెన్స్ ఎఫ్ సి ఫీజులు అధికంగా వసూలు చేయడం అన్యాయమని! ఫీజులపై పెట్టినటువంటి షరతులను వెనక్కి తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోటార్ కార్మికులపై మోటారు వాహనాలపై షరతులు వెనక్కి తీసుకోవాలని! బ్రేక్ ఇన్స్పెక్టర్లు పోలీసులు వేధింపులు ఆపాలని! డీజిల్ ధరలు తగ్గించి కార్మికులను ఆదుకోవాలని మోటార్ కార్మికులకు కనీస భద్రత కల్పించాలని ఇల్లు స్థలాలు కేటాయించాలని వాహనాలు కొనుక్కోవడానికి బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించాలని పై సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్మికులందరూ ఐక్యంగా ఉండి రాబోయే రోజుల్లో మోటార్ కార్మికుల వ్యతిరేక విధానాలపై అందరూ ఐక్యంగా ఉద్యమించి పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు నాయకులు అప్పలనాయుడు అన్నారు. నూతన కమిటీ అధ్యక్షులు ఎస్ వెంకట సత్యం ప్రధాన కార్యదర్శి వై సూరిబాబు కోశాధికారి అప్పలరాజు ఇతర కార్మికులు నూతన మినీ వ్యాన్ స్టాండ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

ప్రతిపక్ష హెూదా ఇవ్వటానికి భయం ఎందుకు?

భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర పద్మనాభం : మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని చూసి కూటమి ప్రభుత్వం నాయకులు భయపడుతున్నారని భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు మంగళవారం పద్మనాభం పార్టీ కార్యాలయం లో స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధిపై జగన్మోహన్ రెడ్డి తప్పులు ఎత్తి చూపిస్తారనే భయంతోనే ప్రతిపక్ష హెూదా ఇవ్వకుండా కూటమి నాయకులు అడ్డుపడుతున్నారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నప్పటికీ సంక్షేమ పథకాలు ఊసే ఎత్తడం లేదని ఆయన తెలిపారు. బోగస్ పెన్షన్లు అంటూ ఎంక్వయిరీ పేరుతో పెన్షన్ దారులను తగ్గించి వారి నోట్లో మట్టి కుక్కేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మజ్జి శ్రీనివాసరావు ఆరోపించారు. ఇంటి యజమాని అయిన భర్త చనిపోతే తనకు వస్తున్న పెన్షన్ భార్యకు మంజూరు చేయకుండా ప్రభుత్వం వితంతు మహిళలను కన్నీళ్లు పర్యంతం చేస్తుందని చెప్పారు. అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు గత మూడు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో వేతన జీవులు ఆకలితో అలమటిస్తున్నారని మజ్జి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో సముద్ర తీర ప్రాంతమైన ఋషికొండకు విదేశీ పర్యాటకులు రాకుండా కూటమి ప్రభుత్వం అడ్డుపడుతోందని ఆయన తెలిపారు. విశాఖపట్నం ని ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ పేరుతో జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి బాటలు వేస్తే, రాజధాని పేరుతో అమరావతిని అభివృద్ధి చేసేందుకు నిధులన్నీ తరలిస్తూ, ఉత్తరాంధ్ర అభివృద్ధిని కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అమలు చేసే ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే ఉందని భీమిలి వైయస్సార్ పార్టీ సమన్వయకర్త మధ్య శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకరి గిరిబాబు, పద్మనాభం మండల పరిషత్ అధ్యక్షులు కంటుబోతు రాంబాబు, పద్మనాభం మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు, మండల స్థాయి పార్టీ నాయకులు ప్రధాన కార్యదర్శి అమూజూరి అప్పారావు, జీ వి వి మురళి రాజు, సిరుగుడి ఆది బాబు, సుంకర బంగారపుడు, ఈర్లే ఈశ్వరరావు, గంధవరం పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పల్లి గోవింద్, అనంతవరం పంచాయతీ వైస్ సర్పంచ్ కిలపర్తి సత్యనారాయణ, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలు పట్టించుకోని అధికారులు

దర్జాగా సాగుతున్న అక్రమ కట్టడాలు

విశాలాంధ్ర-పెందుర్తి : ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అడ్డగోలు కట్టడాలపై కఠినంగా వ్యవహరించాలంటూ పలు వేదికలపై బహిరంగ ప్రకటనలు చేస్తున్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశాలను అటు రెవెన్యూ అధికారులు, ఇటు జీవీఎంసీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఆమ్యామ్యాలు మత్తులో అక్రమార్కులకు అండగా నిలుస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా పెందుర్తి మండలం, వేపగుంట రెవెన్యూ పరిధిలోని బంటాకాలనీలో సర్వేనెంబరు 75 ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని,ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఎమ్మార్వో ఆనంద్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి రామలింగేశ్వర రెడ్డి లకు ఆదేశించారు. గత శుక్రవారం నిర్వహించిన ప్రజా వేదికలో ప్రభుత్వ భూముల అక్రమాలపై పలువురు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన పంచకర్ల రమేష్ బాబు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వెంటనే ఆక్రమణ తొలగించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలను బేకాతలు చేసిన ఎమ్మార్వో టౌన్ ప్లానింగ్ అధికారి ఆక్రమణల వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఫిర్యాదుదారులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. అయితే ఎమ్మెల్యే ఆదేశాలను ఆయన అనుచరులే వెనకుండి అడ్డుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో నిజానిజాలు ఎలా ఉన్నా ఎమ్మెల్యే ఆదేశాలు అమలు కాకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారులతో ఫోన్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మరోమారు మండలాధ్యక్షుడుగా కోరాడ లక్ష్మణరావు ఏకగ్రీవంగా ఎన్నిక

విశాలాంధ్ర-పద్మనాభం: పద్మనాభం మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడిగా కోరాడ పంచాయతీకి చెందిన కోరాడ లక్ష్మణరావు మళ్లీ తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక పద్మనాభం మండల కేంద్రంలో ఉన్న వైయస్సార్ పార్టీ కార్యాలయంలో మంగళవారం భీమిలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త చిన్న శ్రీను మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్ష పదవికి లక్ష్మణరావు పేరును ఎంపీపీ కంటుబోతు రాంబాబు ప్రతిపాదించగా కార్యకర్తలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. మళ్లీ కోరాడ లక్ష్మణరావు మండల పార్టీ అధ్యక్ష పదవి కి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై పార్టీ కార్యకర్తలంతా హర్షం వ్యక్తం చేశారు. తనను తిరిగి వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి, భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు కి పార్టీకి, కార్యకర్తలకు రుణపడి ఉంటారని, అందరిని సమన్వయ పరిచి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కోరాడ లక్ష్మణరావు పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఏకగ్రీవంగా అధ్యక్ష పదవికి ఎన్నికైన కోరాడ లక్ష్మణరావు ను భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యకర్తలంతా దుశ్యాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకరి గిరిబాబు, పద్మనాభం మండల ఎంపీపీ కంటుబోతు రాంబాబు, మండల పార్టీ యూత్ అధ్యక్షులు బుగత సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి అమూజూరి అప్పారావు, పార్టీ మండల నాయకులు జివివి మురళి రాజు, సిరుగుడి ఆది బాబు, సుంకర బంగారప్పుడు, ఈర్లే ఈశ్వరరావు,బి సన్యాసినాయుడు మాస్టారు, గంధవరం, పాండ్రంగి పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు పల్లి గోవింద్, , అనంతవరం పంచాయతీ వైస్ సర్పంచ్ కిలపర్తి సత్యనారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.